పద్మశ్రీ అవార్డు గ్రహీతకు విరాళం

వివిధ రంగాల్లో సేవలందించినందుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి శిల్పి వేలు ఆనంద ఆచార్యకు ఇటీవల పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు గ్లోబల్ విశ్వకర్మ సంస్థ తరపున బుధవారం లక్ష రూపాయల చెక్కును వేలు ఆనంద ఆచార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి, బైరోజు వీరశేఖరచారి తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 21

శుభాకాంక్షలు

అంబర్‌పేట మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బి.వీరాబాయి, నాయబ్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ హాజీ బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. – గోల్నాక, ఫిబ్రవరి 21

జైస్వాల్ గార్డెన్ సమగ్రాభివృద్ధికి చర్యలు

జైస్వాల్‌గార్డెన్ ముఖద్వారం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఫిబ్రవరి 21: జైస్వాల్‌గార్డెన్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ముఖద్వారం పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం కాలనీలో ఆయన క్షేత్రస్థాయిలో పాదయాత్ర నిర్వహించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, సీసీ రోడ్లు సమస్యలతోపాటు బస్తీలో రహదారుల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీటి, వరదనీటి పైప్‌లైన్ల ఏర్పాటు పనులను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. అనంతరం ఛే నంబరు నుంచి తిరుమలనగర్ వరకు పర్యటించి ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జైస్వాల్ గార్డెన్ ప్రతినిధులు శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రసన్నాంజనేయులు, యాదవరెడ్డి, రాఘవగౌడ్, మధుసూదనాచారి పాల్గొన్నారు.

ఘనంగా భీష్మపితామహ విగ్రహ ఊరేగింపు

భీష్మ ఏకాదశి వేడుకల్లో భాగంగా బుధవారం ముషీరాబాద్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భీష్మపితామహ విగ్రహ ఊరేగింపు మహోత్సవం ఘనంగా జరిగింది. మహిళల కోలాటం, పోతరాజు, డప్పుల దరువు, యువకుల నృత్యాల నడుమ స్వామి వారి విగ్రహ ఊరేగింపు జరుగగా వేడుకల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పూస రాజు, బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అమృత్‌రాజు, శంకర్, శ్రీరాములు, మీసాల ప్రసాద్, గణేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, ఫిబ్రవరి 21

అక్రమంగా పార్కింగ్ చేస్తే చర్యలు

- **ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్**
- **రోగి సహాయకులు పాస్, ఉద్యోగులు కార్డును చూపించిన తర్వాతే లోపలికి..**

వెయిటింగ్ హాల్ నిర్మాణం కోసం ఆర్ఎంవోలతో కలిసి పర్యవేక్షిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 21 : ఉస్మానియా దవాఖానలో అక్రమ పార్కింగ్‌పై దవాఖాన పాలకవర్గం కొరడా ఝుళిపించింది. నిత్యం దవాఖానకు వందలాది మంది ఔటోపేషంట్ రోగులు వైద్య చికిత్సల నిమిత్తం వస్తుంటారు. కాగా, రోగులు, రోగి సహాయకుల కోసం ప్రత్యేక పార్కింగ్ వసతిని కల్పించారు. ఇదిలా ఉండగా.. దవాఖానకు వచ్చే రోగులు కాకుండా బేగంబజార్ మార్కెట్‌కు వచ్చే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారనే విషయం దవాఖాన సూపరింటెండెంట్ దృష్టికి వచ్చింది. దీంతో దవాఖానకు వచ్చే వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే దవాఖానలోపలికి అనుమతించాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా, వాహనదారులు లోపలికి దవాఖానలోకి ప్రవేశించే సమయంలో సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. వారిని సముదాయించలేక సెక్యూరిటీ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఉస్మానియా దవాఖానకు వచ్చే రోగులు, రోగి సహాయకుల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయానికి వాహనదారులు సహకరించాలన్నారు.

త్వరలో వెయింటింగ్ హాల్ నిర్మాణం

దవాఖానలో చికిత్సలు పొందుతున్న రోగులకు సేవలందించే రోగి సహాయకుల సౌకర్యార్థం అత్యవసర ఎమర్జెన్సీ ఏఎన్ఎస్‌సీ వార్డు ముందు భాగంలో త్వరలోనే రోగి సహాయకులకు వెయింటింగ్ హాల్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ వివరించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ రఫీలతో కలిసి ఆయా ప్రాంతాన్ని పరిశీలించారు. అంతే కాకుండా ఓపీ బ్లాక్‌లో ఆధునీకీకరించిన మరుగుదొడ్లను పరిశీలించారు. వార్డుల్లో ఆహారం ప్యాకెట్లను తీసుకురావద్దని రోగి సహాయకులకు ఆయన సూచించారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 21 : మాతృభాషలో బోధన సాగితేనే తెలుగు భాషా అభివృద్ధి చెందుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా బుధవారం రవీంద్ర భారతిలోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో తెలుగు భాషా ఉపాధ్యాయులు, తెలుగు భాష అభిమానులతో మాతృభాషల పరివ్యాప్తి అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. ఈ కార్యక్రమానికి డా.మానోజు బాలాచారి సభాఅధ్యక్షత వహించగా, తెలుగు విశ్వ విద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్, పారుపల్లి కోదండరామయ్య, బాణాల భుజంగరెడ్డి, డా.జయప్రకాష్,ఘంటా మనోహర్‌రెడ్డి, కాల్వ మల్లయ్య, డా.చంద్రయ్య, దీపిక, చంద్రప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషలను పరిరక్షించుకోవాలి

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం భాషాభివృద్ధి పీఠం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య టి.కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, మౌలానా అరబ్బీ తెలుగు నిఘంటువు రచయిత డాక్టర్ అబ్దుల్ రహీం బిన్ మహ్మద్, ఆచార్య పి.సుబ్బాచారి, ఆచార్య వై.రెడ్డి శ్యామల పాల్గొని మాతృభాష పరిరక్షణకు పలు సూచనలు చేశారు.

– తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 21

ఓటర్ల లిస్టు, సవరణపై చర్చ

ఓటర్ల సవరణపై జీహెచ్ఎంసీ సర్కిల్-13 కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో కార్వాన్ డిప్యూటీ కమిషనర్, ఈఆర్ఓ శశిరేఖ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఓటరు లిస్టులపై, ఓటర్ల వివరాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం, ఫిబ్రవరి 21

రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా నియమితులైన ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌ను బుధవారం కొమురవెల్లి మల్లన్న చైర్మన్ లక్ష్మారెడ్డి, బోర్డు సభ్యులు అయ్యావుల ప్రవీణ్‌యాదవ్, సిపిరి కిరణ్‌కుమార్ యాదవ్, మధు, అంజియాదవ్, మల్లికార్జున్, శివ, జంగాల అనిల్‌కుమార్ యాదవ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి, కొమురవెల్లి మల్లన్నస్వామి ఫొటోను బహూకరించారు. – కాచిగూడ, ఫిబ్రవరి 21

సమాజ సేవతోనే గుర్తింపు

అస్థిత్వం సేవా సంస్థ, తెలుగుభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పలువురి సమాజ సేవకులకు రాష్ట్రస్థాయి పురస్కాల ప్రదానోత్సవం-2024, రాజకీయ వృత్తి పుస్తకావిష్కరణ సభ బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ విజిలెన్స్ అదనపు సెక్రటరి కృష్ణవేణి, మధు, అస్థిత్వం సేవా సంస్థ అధ్యక్షురాలు మంజుల మనోజ్ పాల్గొన్నారు. – రవీంద్రభారతి, ఫిబ్రవరి 21

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అనిల్‌కుమార్

తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై ధ్రువీకరపత్రాన్ని అందుకున్న మందడి అనిల్‌కుమార్ యాదవ్ సీఎం రేవంత్‌రెడ్డిని కుటుంబసమేతంగా మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. – అబిడ్స్, ఫిబ్రవరి 21

ఉస్మానియాకు వీల్‌చైర్‌లు, స్ట్రెచర్‌ల విరాళం

స్ట్రెచర్‌లు, వీల్‌చైర్లను సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్‌కు అందజేస్తున్న స్వర్గీయ రామ్‌దత్ చౌదరి కుటుంబ సభ్యులు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 21: ఉస్మానియా దవాఖానలో పేద రోగుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం మరువలేనిదని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. బుధవారం మహావీర్ వికలాంగ కేంద్రం కింగ్‌కోఠి, రోగి సహాయతా ట్రస్టు ఆధ్వర్యంలో స్వర్గీయ రామ్‌దత్ చౌదరి కుటుంబసభ్యులు స్ట్రెచర్లను, వీల్‌చైర్లను ఆయనకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విరాళంగా అందజేసిన రామ్‌దత్ చౌదరి కుటుంబసభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, డిప్యూటీ సీఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ బండారి శ్రీనివాసులు, ఆర్ఎంవోలు డాక్టర్ సుష్మ, డాక్టర్ అనురాధ, రామ్‌దత్ చౌదరి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

తక్షణమే చెత్తను తొలగించండి

బాగ్ అంబర్‌పేటలోని వివిధ బస్తీలు, కాలనీల్లో రాంకీ సంస్థ నిర్లక్ష్యంతో చెత్తను తొలగించకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి ఆరోపించారు. బాగ్ అంబర్‌పేటలో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని బుధవారం ఆమె జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. – అంబర్‌పేట, ఫిబ్రవరి 21

బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

కాచిగూడ, ఫిబ్రవరి 21 : బీసీ కులాల సమగ్రాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ కోరారు. బుధవారం నింబోలిఅడ్డా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మేరకు బీసీ కులాల ఫెడరేషన్ల నియమనిబంధనలను మార్చాలన్నారు. బీసీ కార్పొరేషన్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, సబ్సిడీ రుణాలకు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

నల్ల జెండాలతో సంయుక్త కిసాన్ మోర్చా నిరసన

చిక్కడపల్లి, ఫిబ్రవరి 21: మోదీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) పిలుపులో భాగంగా బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పద్మ, జక్కుల వెంకటయ్య, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కాచిగూడ, ఫిబ్రవరి 21: ఇంట్లోంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. కాచిగూడ ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన ప్రకారం.. ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన అమిత్ రాయ్ కుమారుడు అర్జున్‌రాయ్(33)వృత్తి రీత్యా ప్రింటింగ్ ప్రెస్ ఆపరేటర్. ఈనెల 19న ఇంట్లోంచి బయటకు వెళ్లిన అర్జున్‌రాయ్ ఇప్పటికి తిరిగి రాలేదు. భార్య స్వాతి బుధవారం రాత్రి కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ పోలీసులు తెలిపారు.

కుల గణన చేపట్టాలి

- **జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ**

గుజ్జ కృష్ణ

కాచిగూడ, ఫిబ్రవరి 21: బీసీల భావితరాల కోసం కేంద్ర ప్రభుత్వం జనాభా గణనలో భాగంగా కుల గణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అన్నారు. బుధవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడిచినప్పటికీ బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. కేంద్రం కుల గణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయన్నారు. కులగణన చేయకపోతే కేంద్రంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు. బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలం చెందిందని, దేశ ప్రజలు బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు.

ప్లాట్‌ఫాంపై వ్యక్తి మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 21 : అనారోగ్యంతో రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(45)శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం-2 చివర్లో అనారోగ్యంగా ఉంటూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు పుల్ చొక్కా, గోదుమ రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.3 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వక్ఫ్ బోర్డు నూతన చైర్మన్‌కు సన్మానం

అబిడ్స్, ఫిబ్రవరి 21: తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు నూతన చైర్మన్‌గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజ్మతుల్లా హుస్సేనిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చార్మినార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జ్ కె.వెంకటేశ్ ఘనంగా సన్మా నించారు. నాంపల్లి హజ్ భవన్‌లో వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెంకటేశ్ మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే ముఠా గోపాల్

సూర్యానగర్ బస్తీలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 21: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ రాంనగర్ డివిజన్ సూర్యనగర్ బస్తీలో రూ.18 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులు స్థానిక కార్పొరేటర్ రవిచారితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజా సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో నూతన రోడ్లు, నూతన తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బాగ్‌లింగంపల్లి వాటర్‌వర్క్స్ మేనేజర్ జీవన్‌జ్యోతి, ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, మురళి, అరుణ్ జనార్ధన్, గోపి, బస్తీ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజ్, రవి, శ్రీనివాస్, రాహుల్ సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో సౌకర్యాల మెరుగుకు కృషి

ప్రజలకు వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంఓ డాక్టర్ వినాయకరావు ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. స్పందించిన ఎమ్మెల్యే ఆస్పత్రిలో సౌకర్యాల మెరుగుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 21

నిప్పు పెట్టారా? ప్రమాదవశాత్తు సంభవించిందా?

- **దగ్ధమైన వాహనాలను పరిశీలించిన జాయింట్ కమిషనర్ రమేశ్**

ఆర్టీవో కార్యాలయం ఆవరణలో దగ్ధమైన వాహనాలను పరిశీలిస్తున్న రవాణా శాఖ జాయింట్ కమిషనర్ రమేశ్

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 21 : బండ్లగూడ ఆర్టీవో కార్యాలయాన్ని రవాణా శాఖ ట్రాన్స్‌పోర్టు జాయింట్ కమిషనర్ సి. రమేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీవో సదానందంతోపాటు ఇతర అధికారులతో సమావేశమయ్యారు. పౌరులకు సేవలందించే క్రమంలో ఎలాంటి అవకతవకలు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం కార్యాలయం ఆవరణలో ఆర్టీవో అధికారులు సీజ్ చేసిన రెండు టాటా ఏసీ గూడ్స్ వాహనాలు దగ్ధమైన విషయం తెలుసుకొని పార్కింగ్ ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. మంటల్లో కాలిపోయిన రెండు వాహనాలకు ఎవరైనా కావాలనే నిప్పు పెట్టారా? లేక ప్రమాదవశాత్తు సంభవించిందా? అనే కోణంలో పరిశీలించాలని సూచించారు. ఆర్టీవో కార్యాలయానికి సరైన ప్రహరీ లేకపోవడం వల్ల బయటి వ్యక్తులు తరుచూ కార్యాలయం ఆవరణలోకి రావడం కూడా సమస్యగా మారిందని అధికారులు గుర్తించారు. పార్కింగ్ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో జి.సదానందం, ఏవో లు కృష్ణయ్య, హరిప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు ఫణిందర్, జి.రవీందర్, ప్రవీణ్, సోన్‌మాన్‌రాజ్, సురేశ్‌తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానవాటికలో అభివృద్ధి పనులు

షబ్ ఏ బరాత్ కోసం కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంట ముస్లిం శ్మశానవాటికలో జీహెచ్ఎంసీ సర్కిల్-13 ఇంజినీరింగ్ విభాగం అధికారులు అభివృద్ధి పనులను చేపట్టారు. శ్మశానవాటికలో పేరుకుపోయిన చెత్త తొలగింపు, సున్నం వేయించడం, పుట్‌పాత్‌ల మరమ్మతులు తదితర పనులు బుధవారం చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఆదేశాలతో కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 21

ఏసీపీకి సన్మానం

కాచిగూడ ఏసీపీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వి.రఘును బుధవారం కాచిగూడ ఏసీపీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు, బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు పాల్గొన్నారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 21

వినాయక మండపం కూల్చివేత

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 21: గన్‌ఫౌండ్రీ డివిజన్ పరిధిలోని బొగ్గుల కుంట ప్రధాన రోడ్డులో పుట్‌పాత్‌పై వినాయక మండపాన్ని జీహెచ్ఎంసీ సిబ్బంది పుట్‌పాత్ ఆక్రమణల పేరిట బుధవారం కూల్చివేశారు. కాగా, గత 60 ఏండ్లుగా స్థానిక బస్తీవాసులు యువక్ సంఘ్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు యువక్ సంఘ్ అధ్యక్షుడు పీఎల్ రాబ్సన్, ఉపాధ్యక్షుడు కె.మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి డీఎల్ జ్ఞానేశ్వర్, శివానంద్, క్వారిల్ జేమ్స్ పేర్కొన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా బుధవారం ఉదయం సిబ్బంది వినాయక మండపాన్ని, చలి వేంద్రం కేంద్రాలను నేలమట్టం చేయడం దారుణమన్నారు. సమీపంలోనే పుట్‌పాత్‌పై భవన యజమాని ఆక్రమించుకొని ఇనుప మెట్లను ఏర్పాటు చేసినా అవి జీహెచ్ఎంసీ అధికారులకు కన్పించలేదా? బస్తీ వాసులకు ఓ న్యాయం, భవన యజమానికి ఓ న్యాయయా అని మండిపడ్డారు.ఈ విషయమై జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సురేఖ ఓంప్రకాశ్ భీష్వ, నియోజకవర్గం కన్వీనర్ కృష్ణ ఘటనాస్థలికి చేరుకొని పూర్తి వివరాలను అడిగి తెలుసుకొని ఈ విషయమై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clients entered into an Agreement of Sale on Dated **19-02-2024** to Purchase the House Bearing Municipal No.s **1-2-382/4 & 1-2-382/4/1**, admeasuring 472 Sq.yards equivalent to 394.65 Sq.Mtrs., Consisting of Ground Floor and First Floor, having total Plinth area admeasuring 2,200 Sq.Fts., Situated at Gagan Mahal Road, Domalguda, Hyderabad, T.S. **(PTI No.s 1090119130, 1150107779)** and bounded by NORTH:25' Wide Road, SOUTH: House No. 1-2-382/5, EAST:30' Wide Road, WEST : H.No. 1-2-382/3, with **Sri E.JAGANNADHA RAO** S/o Late Sri E,Srimannarayana Murthy, Aged 70 years, Occ: Retried Bank Employee, R/o H.No. 8-106/1, Plot No.106, Road No.6, Metro City Township, Software Colony, Mangalpally, Adibatla, Manneguda- 501510, Ranga Reddy Distrct, T.S.

And Sri E. LAKSHMINARAYANA S/o Late Sri E,Srimannarayana Murthy, Aged 55 years, Occ: Private Service, R/o # 205, Himagiri Meadows, Bannerghatta Road, DecathionGottigere, Banglore South, Bangalore-560083, Karnataka,and paid substantial amount towards earnest money as a part of sale consideration.

Any person/s having any right, claim, title or interest of any nature whatsoever may contact the undersigned with the relevant documents within **SEVEN DAYS** from this date failing which our client shall conclude the sale transaction and any objections thereafter shall be deemed to have been waived and shall not be entertained.

M/S M.S.REDDY LAW FIRM,
METTU SRINIVAS REDDY,
METTU BHASKER, Advocates
5-1-574/ABCD, G/Floor, Bank Street, Koti,
Troop Bazar, Hyderabad.T.S.
Cell No.8328574800,9948093330.